తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం,16.04.2024 పేజీలు : 08

# కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ సీటు వెలిచాలకే

**రాజేందర్‌రావు పేరు అధికారికంగా ప్రకటించిన పార్టీ అధిష్టానం**

**ఫలించిన మంత్రి పొన్నం వ్యూహం**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావును ప్రకటించడంతో గత కొన్ని రోజులుగా ఉన్న ఉత్కంఠకు తెరపడింది. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి గత కొంతకాలంగా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి ప్రకటనపై ఉత్కంఠను రేకెత్తించగా ఎట్టకేలకు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల పేరును ప్రకటించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సఫలీకృతమయ్యారు. రెడ్డి, వెలమ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులలో ఎవరికి అవకాశం కట్టబెట్టాలన్న విషయంలో పలు సర్వేలు, అభిప్రాయ సేకరణ చేస్తూ తర్జనభర్జన పడ్డ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం సమీకరణ నేపథ్యంలో చివరికి వెలిచాల రాజేందర్ రావుకే అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టాలని నిర్ణయం తీసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలతో కలిసి వెలిచాల రాజేందర్‌రావుకే టికెట్ ఇవ్వాలని కోరుతూ చేసిన ప్రతిపాదనలకు కేంద్ర నాయకత్వం ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా మున్షీ, సహ ఇన్చార్జి రోహిత్ చౌదరి కూడా వెలిచాల రాజేందర్‌రావు అభ్యర్థిత్వానికి ఓకే చెప్పారు. వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో రాష్ట్రంలో వెలను సామాజి కవర్గానికి కూడా కాంగ్రెస్



పార్టీ అధిష్టానం ఒక స్థానం కేటాయించినట్లు అయింది. వెలిచాలను ఎంపీ అభ్యర్థిగా గెలిపించే బాధ్యతను తీసుకున్న మంత్రి పొన్నం గతంలో కరీంనగర్ ఎంపీగా పని చేసిన అనుభవం ఉన్న ప్రస్తుత రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెలిచాల రాజేందర్‌రావును ఎంపీగా గెలిపించే

మిగతా 2లో..



# పత్తిపాక రిజర్వాయర్‌ను నిర్మిస్తాం

**ఎన్నికల తర్వాత కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**యువతకు ఉపాధి కల్పించే విధంగా ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కృషి**
**పెద్దపల్లి ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది :మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 15(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని (బంధంపల్లి) స్వరూప గార్డెన్ లో సోమవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింత కుంట విజయ రమణారావు అధ్యక్షతనలో పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిదులు ఐటీ పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పార్లమెంట్ పరిధిలోని శాసనసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నీళ్లు నిధులు దోచుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని తాము, ప్రతిపక్ష పార్టీలో ఉండి ప్రజల కొరకు సేవ చేశామన్నారు. మానేరు ఇసుకను కాంట్రాక్టులతో కుమ్మక్కై కమిషన్లకు కక్కుర్తి పడి అమ్ముకున్నారన్నారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, లు రైతుల వేసిన పంటలు ఎండిపోతున్నాయని దీక్షలు చేయడం, రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, అప్పటి ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు మళ్లించారని, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, సహకారాలతో పెద్దపల్లి జిల్లాను అభివృద్ధి బాటలో నడుపుతామని, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు. అప్పటి ప్రభుత్వం రైతులకు వరి ధాన్యాన్ని క్వింటాల్కు ఆరు నుంచి పది కిలోలు తరుగు పేరుతో కట్ చేశారని, రైతులకు కరువు లేకుండా చివరి గింజ వరకు కొంటాం అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నన్ను పెద్దపల్లి శాసనసభ్యులుగా విజయం సాధించానంటే కార్యకర్తల, కష్టం ఎప్పటికీ మర్చిపోలేనని, ప్రతి కార్యకర్తకి, నియోజకవర్గ ప్రజలకు, ఎల్లవేళలా

మిగతా 2లో..

# ఇబ్బందులు లేకుండా'ఓపెన్' పరీక్షలు

**కామారెడ్డి జిల్లా జితేష్ వి పాటిల్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఈ నెల 25 నుండి మే 2 వరకు నిర్వహించే పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ ఇటీవల నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్ పరీక్షల మాదిరే అందరు అధికారులు పకడ్బందీగా సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో పదవ తరగతికి సంబంధించి 923 మంది విద్యార్థులు , ఇంటర్మీడియట్ కు సంబంధించి 1,444 మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో రెండు కేంద్రాలు బాన్సువాడ, ఒక కేంద్రం యెల్లారెడ్డి , మరో రెండు కేంద్రాలు కామారెడ్డి లో ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో బాన్సువాడ లో ఒకటి, ఎలారెడ్డి లో రెండు కాగా మిగతా నాలుగు కేంద్రాలను కామారెడ్డి లో ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ సైన్స్ కు సంబంధించి ప్రాక్టికల్స్ మే 3 నుండి 10 వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రా లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పోలీస్ బందోబస్తు తో ప్రశ్నాపత్రాలను పరీక్షా

మిగతా 2లో..





# వడదెబ్బతో వ్యవసాయ కూలి మృతి

**ముత్తారం (జనంసాక్షి)**
ముత్తారం మండలం ఓడేడు గ్రామానికీ చెందిన మొగిలి రమేష్ అలియాస్ రవి వయస్సు 45 సం,,లు అను వ్యక్తి మానేరు అవతల టేకుమట్ల మండలం కలికోట శివారులో గల పొలం వద్దకు మోటారు వేద్దామని ఉదయం వెళ్లి మధ్యాహ్నం 03 గం,,లకు వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు అనుమానం పొలం వద్దకు వెళ్లి వెతకగా మానెరులో కింద పడి ఉండటం చూసి ఆసుపత్రికి

మిగతా 2లో..

# నామినేషన్లకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ: రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 15(జనంసాక్షి) :** నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు.నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను కలెక్టర్ అధికారులకు వివరించారు.లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రుటిని ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్, డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని, స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు .ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ సమర్పించాల్సి

మిగతా 2లో..





## జాతీయ పురస్కారం

**కోనరావుపేట(జనంసాక్షి):**తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాద్ లోని శ్రీత్యాగరాయగాన సభ ఈనెల 14న అర్హులకు ఉగాది మహానంది అవార్డులను అందజేశారు. సాహితి సమితి రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మశ్రీ తుమ్మనపెల్లి పూర్ణచంద్రాచార్యులు గిన్నెలు వరల్డ్ రికార్డు గ్రహీత బ్రహ్మశ్రీ వంగల శాంతి కృష్ణ ఆచార్యులు పండిట్. దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా ఈ అవార్డులను అందజేసారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణాచార్యులు వాస్తు,పౌరోహిత్యం, చందనగిరి రాజ్ ప్రకాశ్ శాస్త్రి వాస్తు, పౌరోహిత్యం, సాహిత్యం, వరహాల శ్రీనివాసాచార్యులు బ్రహ్మశ్రీ కాసర్ల మనోహర్ పుప్పాల దేవయ్య అలువాల పుండరీకాచార్యులకు ఉగాది జాతీయ పురస్కారాలు అందజేశారు

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ఆహ్వానించిన ఎమ్మెల్యే తోట**



**బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి పలు పార్టీల నాయకులు కార్యకర్తలు తమ పార్టీలకు బాయ్ బాయ్ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోమవారం నాడు జుక్కల్ నియోజకవర్గ కేంద్రంలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో మద్నూర్ మండలం అంతాపూర్ గ్రామం నుండి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు యువ నాయకులు భారీ సంఖ్యలో చేరారు. అదేవిధంగా బిచ్కుంద మండలం వాజిద్ నగర్ గ్రామం నుండి ఎంపీటీసీ సాయిలు, భూమయ్య, రమేష్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో పార్టీలో చేరారు. వీరిని పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పత్లాపూర్ నాగ్నాథ్ పటేల్, సాయి పటేల్, హన్మంత్ యాదవ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, మరియు అంతాపూర్, వాజిద్నగర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జెడ్పిటీసీలు

పెద్దపల్లి,ఏప్రిల్ 15(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సానిహిక సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, పెద్దపల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ పి ఎ సి ఎస్ చైర్మన్ చదువు రామ్ చంద్రారెడ్డి తదితరులకు, కండువాలు కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ఐ టీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీధర్ బాబు.



## నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు

**కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి**
**అదనపు కలెక్టర్ జీ.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి, ఏప్రిల్ 15(జనంసాక్షి) : నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో యాసంగి 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, ధాన్యం




కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**సొంతగూటికి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు**

**కోనరావుపేట(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ,సింగిల్ విండో డైరెక్టర్ కరెండ్ల రమేష్ రెడ్డి,ఎంపీటీసీ నరసింహ చారి, నాయకులు పోచమ్మల తిరుపతి,నవీన్, అబ్బాసాని శ్రీనివాస్, యాస శంకర్ లు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంత కష్టపడి పనిచేసిన సరి అయిన గుర్తింపు దక్కలేదన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు.. ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులుగా ఉంటారని వారి మంచి చెడ్డలు కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుందన్నారు.. సోమవారం రోజున నియోజకవర్గంలో జరిగిన చేరికను చూస్తే కరీంనగర్ లోక్ సభ అభ్యర్థి అత్యధిక



మెజారిటీతో గెలుపు ఖాయంగా కనిపిస్తుందన్నారు ..ప్రస్తుతం రాష్ట్రంలో దేశంలో ప్రజల నాడి కాంగ్రెస్ వైపు వీస్తుందని రాష్ట్రంలో అత్యధిక స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తోందని అన్నారు..రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిన టిఆర్ఎస్ పార్టీని పక్కన పెట్టినట్లుగానే దేశంలో కూడా బీజేపీ పార్టీని పక్కన పెట్టాలని అన్నారు..పేద ప్రజలకు జన్ ధన్ ఖాతాలో 15 లక్షల ఇస్తానని చెప్పి ప్రజలను, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు..దేశంలో గతంలో 14 మంది ప్రధానులు చేసిన అప్పు ఒక్కఎత్తైతే 10 సంవత్సరాలలో మోడీ చేసిన అప్పు మరో ఎత్తు అన్నారు..గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి ఇతర పార్టీలోకి వెళ్లిన వారిని తిరిగి ఆహ్వానిస్తున్నామని వారు కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు.. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి విజయానికి ప్రజల కృషి చేయాలని అన్నారు

## నామినేషన్ల స్వీకరణకు పకడ్బంది ఏర్పాట్లు

ఉంటుందని అన్నారు.అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని, అభ్యర్థి వయసు, కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని, రాజకీయ పార్టీల తరఫున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు, ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు,వృత్తి, విద్యార్హతలు, మొదలగు అన్ని వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు.అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని, అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హర్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు.నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా, ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్), ఫారం ఏ, ఫారం బీ , కుల ధ్రువీకరణ పత్రం , డిపాజిట్, ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు, ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ సీటు వెలిచాలకే..

బాధ్యతను తీసుకున్నారు. అధిష్టానం సైతం పొన్నం మీద ఉన్న నమ్మకంతో వెలిచాలకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించడంతో ఇక గెలుపే లక్ష్యంగా పొన్నం సైతం పావులు కదిపేందుకు సిద్ధమవుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను, కార్యకర్తలను కొత్తగా పార్టీలో చేరుతున్న ఇతర ఇతర పార్టీల నాయకులను సమన్వయం చేస్తూ రాజేందర్రావుతో పాటు మంత్రి పొన్నం ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు..

**తండ్రి అడుగుజాడల్లోనే తనయుడు?**

వెలిచాల రాజేందర్ రావు తండ్రి జగపతిరావు కరీంనగర్ ఎమ్మెల్యేగా గతంలో పని చేశారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాజేందర్రావు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే అయినా ఆయన 2006లో ప్రజారాజ్యం పార్టీ నుంచి కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి పోటీచేశారు. ఆ తర్వాత ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలలో బీఆర్ఎస్ కు దూరమై మళ్లీ కాంగ్రెస్ లో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబడి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 15 (జనం సాక్షి):** వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామం లో సోమవారం శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బతో వ్యవసాయ కూలి మృతి

తరలించారు. వైద్యులు పరీక్షిస్తున్న సమయంలో మార్గమధ్యంలో మరణించడం మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య రాజేశ్వరి,కూతురు,కొడుకు ఉన్నారు

## ఇబ్బందులు లేకుండా ఓపెన్ స్కూల్ పరీక్షలు

కంద్రాలకు పంపిణీ చేయాలనీ, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలనీ, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి. అధికారులు షెడ్యూల్ ప్రకారం బస్సులు నడపాలని, పరీక్ష నిర్వహణ అనంతరం సమాధానపత్రాలను సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చెపట్టాలని ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని, మొబైల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రాజు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ లింగం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, డిపో మేనేజర్ ఇందిర, తపాలా, పోలిసు, రెవిన్యూ, ఎలెక్ట్రిసిటి, వైద్య ఆరోగ్య శాఖల నుండి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాక రిజర్వాయర్‌ను నిర్మిస్తాం

సేవలందిస్తానని, మరొకసారి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి యువ నాయకులు వంశీకృష్ణ ను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తాను మాజీ కేంద్రమంత్రి , దివంగత నేత గడ్డం వెంకటస్వామి మనవడిగా పెద్దపల్లి పార్లమెంటు ప్రజలకు సేవ చేయాలని అనుకుంటా అన్నానని గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పెద్దపల్లి జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని మరొకసారి పెద్దపల్లి పార్లమెంటు ప్రజలు నాకు ఓటేసి గెలిపిస్తే మీ కుటుంబంలో ఒకడిగా, యువతకు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు లక్ష ఉద్యోగాలు , నిరుద్యోగ భృతి, పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు నిషా నిర్దేశం చేశారు.యువకుడు, విద్యావంతులు, వ్యాపారవేత్త దివంగత, మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకట్ స్వామి పెద్దపల్లి ప్రాంత ప్రజలకు సుపరిచితులు, వారి కుటుంబం గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజలకు సేవ చేశారన్నారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే మోహన్, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

## ఎలాంటిప్రలోభాలకు లొంగవద్దు

## తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి):** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కును ప్రజలు స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గర్రెపల్లి ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడారు మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ రద్దు కోసం బి ఆర్ఎస్ సంఘీభావం

### 18 ఇసుక రీచ్ లను చేయాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రేమ్ చందర్రావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనం సాక్షి):** మండలంలోని గట్టపల్లి గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో నడుస్తున్న 18 ఇసుక రీచ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గట్టి పల్లి గ్రామంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పురం ప్రేమ్ చందర్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ సూర శ్యామ్ ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్ మాజీ సర్పంచ్ రాజమౌళి తో పాటు తదితరులు మాట్లాడుతూ మానేరు నుండి ఇసుక రీచ్ పేరుతో మానేరు సంపదను దోచుకపోతున్నారని తద్వారా సాగునీటితో పాటు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి 18 ఇసుక రీచ్ లను వెంటనే రద్దు చేయాలని అన్నారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని, సంబంధిత జిల్లా అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన జిల్లా ఆర్యవైశ్య సంఘం

## మహిళా అధ్యక్షురాలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి):** సుల్తానాబాద్ పట్ట ణానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు రాలు పల్ల అపర్ణ మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్ సోమవారం పెద్ద పెల్లి లో జరిగిన సమావేశంలో శ్రీధర్ బాబు సమక్షంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు ఈ సందర్భంగ జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, కాంగ్రెస్ శ్రేణులు అంతటి అన్నయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, శ్రీగిరి శ్రీనివాస్, కుమార్ కిషోర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ లోకి బీఎస్పీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తోట వెంకటేష్

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి) :** బిఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుల్తానా పట్టణ చెందిన తోట వెంకటేష్ సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు.బిఎస్పీలో చురుగ్గా పాల్గొన్న వెంకటేష్ ఆ పార్టీలో ఈమడలేక బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారని మన అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు, బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని కాంగ్రెస్ పాలనలో పథకాలకు పాతర వేసి ప్రజలను ఇబ్బందులకు చేస్తున్నారని తెలిపారు, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు, పార్టీలో చేరిన వెంకటేష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విజయానికి కష్టపర పని చేస్తామన్నారు, టిఆర్ఎస్ పార్టీ విధివిధానాల నుంచి మళ్లీ పార్టీలోకి చేయడం జరిగింది అన్నారు, పార్టీలో చేరిన వెంకటేష్ ను పలువురు అభినందించారు.

## వైద్య ఖర్చులకు రూ. 20 వేలు

## ఆర్థిక సాయం అందజేత

రామగిరి, (జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కన్నాల రమేష్ కాంక్రీట్ ఫర్మెట్ఇస్ అనే వ్యాధితో గత నెల రోజులుగా హైదరబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న రేండ్ల శారద కుమారస్వామి సోమవారం స్వయంగా హాస్పిటల్ లో ఉన్న రమేష్ ని పరామర్శించి, తనవంతు సాయంగా కన్నాల రమేష్ సతీమణి కి 20,000 రూపాయలు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.



## నిరుపేద యువతి వివాహానికి ఎంపిపి ఆర్థిక సహాయం



**రుద్రంగి ఏప్రిల్ 15 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రా నికి చెందిన ఎల్లా రాజయ్య ఎంకమ్మ గార్ల కుమార్తె ప్రమీల వివాహం సోమవారం జరుగుతుందని తెలుసుకొని ప్రమీల వివాహానికి ఆర్థిక సహాయంతో పాటు పట్టు వస్త్రాలను వధూవరులకు ఎంపిపి గంగం స్వరూప మహేష్ అందజేశారు.ఈ సం దర్భంగా నా కలం అక్షర సత్యం టీం సభ్యుడు మర్రిపెల్లి విశాల్ మాట్లాడుతూ.. ప్రమీల తల్లిదండ్రులు చిన్నప్పుడే అనారోగ్యంతో మరణించారని. ప్రమీల ది నిరుపేద కుటుంబం కావడంతో ప్రమీల పెళ్లి విషయాన్ని నా కలం అక్షర సత్యం వ్యవస్థాపకుడు కి తెలియజేయగా ప్రమీల విషయాన్నీ ఫేసుబుక్ లో పోస్ట్ చేయడంతో స్పందించిన ఎంపిపి గంగం స్వరూప మహేష్, దంపతులు ప్రమీల వివాహానికి 5 వేల రూపాయల నగదు అలాగే పట్టు వస్త్రాలు అందజేయడం సంతోషకరమని అన్నారు.నిరుపేద యువతి వివహానికి అండగా నిలిచిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## భారత్ ను విశ్వ గురువును చేయడమే నరేంద్ర మోడీ లక్ష్యం

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్



**రుద్రంగి ఏప్రిల్ 15 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో 96,97 బూత్ లలో భారత ప్రధాని గా 3 వ సారి నరేంద్ర మోడీ ని ,కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ ని అత్యధిక మెజార్టీ తో గేలిపించగలరని ఇంటింటికీ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు 4 మందల పై చిలుకు ఎంపీ లు గెలువబోతున్నారు,3 వసారి నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి కావడం ఖాయం అని అన్నారు, మోడీ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలుగా కా సత్, సబ్ కా వికాస్,సబ్ కా విశ్వస్,సబ్ కా ప్రయస్, అనే నినాదంతో 140 కోట్ల మంది భారతీయుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా అసాధ్యలు అనుకున్నవి చేసి చూపించారు,370 ఆర్టికల్ వాళ్ళ జమ్మూ కాశ్మీర్ లో అభివృద్ధికి ఆటంకాలు తొలగిపోయాయి సి సి ఏ అమలు చేయడం వళ్ళ భారత్ పైన నమ్మకం పెరిగేల చేసింది.ట్రిబులు తలక్ తో ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు,అగ్రవర్ణ లో పేదవాళ్ళు ఉన్నారు అని గుర్తించి 10 శాతం విద్య,వైద్య నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించారు. సంబడ వర్గాల్లో నరేంద్ర మోడీ 3 వ సారి నరేంద్ర మోడీ గారిని ప్రధానమంత్రి చేయాలని ప్రజలు కంకణం కట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మీసాల రవీందర్,గడ్డం రవీందర్,పల్లి నితిన్,మంచే వసంత్,మ్యకల ఫణీంద్ర,మ్యకాల శ్రీకర్,కంటే నవీన్, ఉరడి మధు పాల్గొన్నారు

## హార్వెస్టర్ల పై డ్రైవర్స్

## రైతులకు అవగాహన

**మల్లాపూర్ ఏప్రిల్ 15(జనం సాక్షి)** మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి ప్రియ మాట్లాడుతూ వరి కోత సమయంలో చేపట్టవలసిన జాగ్రత్తలు వరి కోసేటప్పుడు హార్వెస్టర్లు ఫ్యాన్ స్పీడ్ పెంచితే తాలు లేకుండా ధాన్యం వస్తుంది అని పేర్కొన్నారు. ఫ్యాన్ స్పీడ్ పెంచితే తప్ప తాలు కొట్టుకపోయి నాణ్యమైన ధాన్యం వస్తుందని రైతులకి వివరించారు. వరి పొలంలో వరి కోత సమయంలో హార్వెస్టర్ ఆర్పిఎం 18 నుండి 19 పెట్టడం వలన నాణ్యత మైన వరి ధాన్యాన్ని పొందవచ్చని హర్వెస్టర్ డ్రైవర్లకి, రైతులకి సూచించడం జరిగింది. కొత్తపెల్లి రవితేజ, గడ్డం రాజ్ కుమార్, శేఖర్, జలంధర్ ఆమె వెంట ఉన్నారు.



# బిజెపి అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 15, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదింటిని నెరవేర్చడం జరిగిందని కేవలం మహిళలకు 2500 రూపాయలు ఇచ్చే పథకం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆగిపోయిందన్నారు. బిజెపి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ప్రజలకు పంచుతున్న కరపత్రాలలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రజలకు అందించే సమయంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వచ్చిన కోడ్ వలన ఆగిపోవడం జరిగిందన్నారు. మాట ఇస్తే వెనుకకు తీసుకొని అబద్దమాడే ప్రసక్తేలేదనన్నారు. ప్రధానమంత్రి మోడి జన్ ధన్ ఖాతాలు తీయమని సంవత్సరానికి 15 లక్షల రూపాయలు ఖాతాలలో వేస్తామన్నారు. సంవత్సరానికి నిరుద్యోగ యువకులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి మోడి వలన అంబానీ, అదాని, లలిత్ మోడి, నీరవ్ మోడిలకు, బడా వ్యాపారులకు బాకీలు మాఫీ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. బిజెపి పార్టీలో కింది స్థాయిలో కార్యకర్తలు కేసులలో ఇరుక్కుని ఇబ్బంది పడతా ఉంటే కనీసం వారిని ఆదుకునే ప్రయత్నం ఆ పార్టీ నాయకులు చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, నాయకులు గంట బుచ్చ గౌడ్, చెన్నిబాబు, బీపేట రాజు, కొత్తపల్లి దేవయ్య, బండారి బాల్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

## రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** భూగర్భ జలాలు పెంపొందించడానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ సూచించారు. క్షేత్ర పరిశీలనలో భాగంగా సోమవారం ఆయన యైటింక్లయిన్‌కాలనీ అల్లూరులోని బోర్ వెల్స్‌ని పరిశీలించారు. బోర్ వెల్ సరిగానే పని చేస్తున్నప్పటికీ భూగర్భ జల మట్టం క్షీణించడంతో ఎక్కువ సేపు నీరు రావడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. నీటి మట్టం పెంపొందించడానికి బోర్ వెల్స్ పరిసరాలలో పాటు నగరంలో మరిన్ని చోట్ల ఇంకుడు గుంతలు నిర్మించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత%శీ%లో నిర్మించిన అన్ని ఇంకుడు గుంతలను ఉపయోగంలోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఇంటి యజమానులు తమ ఇంటి పరిసరాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించి వృధా నీరు, వర్షం నీరు భూగర్భంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నగర పాలక సంస్థ వేసవి కాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగరంలోని బోర్ వెల్స్ మరమ్మత్తులకు అవసరమైన విడి భాగాలు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుకోవడం జరిగిందని అన్నారు. నగర పాలక సంస్థ బోర్ వెల్ పని చేయని పక్షంలో నగర పాలక సంస్థ కంట్రోల్ రూమ్ ఫోన్ నెం : 93924 83959 కు ఫిర్యాదు చేస్తే వెంటనే మరమ్మత్తు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

### రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని



ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి

**ముత్తారం (జనంసాక్షి )** అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అదికారంలోకి రావడానికి ఎన్నికల మేనిపేస్టోలో రేండు లక్షల ఋణ మాఫీ అన్నదాతలు పండించినా పంటకు ఐదువందలు బోనస్ లతో పేం చినా రైతుబందు ల పై ఇప్పటి వరకు ఏలాంటి ప్రకటన లేదని రైతులు ఖరీప్ సీజన్ లో వరి పంట వేస్తే సాగు నీరు లేక దాదపు పంటలు నష్టపోయారని పండినా పంటకు బోనస్ పై ఎలాంటి హామి ఇవ్వలేదని దాదపు 75 శాతం రైతులు వరిదాన్నాన్ని కోనుగోలు కేంద్రాలలో నిల్వ చేసారని వారికి బోనస్ ఇస్తార ప్రబుత్వం రైతులకు పండించినా వరిదాన్యనికి బోనస్ అందించాలని డిమాండ్ చేసారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్



**మంథని, (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి పలు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మంథని మండల రైతు బంధు సమితి అధ్యక్షులు,ఆకుల కిరణ్ ఆధ్వర్యంలో మంథనికి చెందిన పలువురు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పెండం రాజేష్, జంజర్ల రాజు,ఎం.రాజిరెడ్డి, చింతకింది సత్తయ్య, చింతనిప్పుల.రవి,ఆకుల వేణు,విజయ్,అజయ్, ఆకుల సందీప్, గుంజపడుగు రాజు, తుర్తీ.విక్రమ్,కిషోర్, దుబ్బాక సాగర్,తుండ్ల. రఘు,పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి, హోటల్‌లో చోరీ



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 15, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో, హోటల్‌లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పాడ్డారు. దేవాలయం తలుపుల తాళాలలు గుర్తు తెలియని దొంగలు పగులగొట్టి లోనికి ప్రవేశించి హుండి తాళాలు పగులగొట్టి నగదు దొంగిలించుకపోయారు. అనంతరం ప్రక్కనే ఉన్న కందునూరి సంతోష్ హోటల్ షటర్ తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్ళి కౌంటర్ నుంచి 20వేల నగదును, విక్రయించడానికి తెచ్చుకున్న 10వేల రూపాయల విలువైన సిగరేట్ ప్యాకెట్లు, థమ్‌సప్ బాటిళ్ళను దొంగలు చోరి చేశారని హోటల్ యజమాని సంతోష్ తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ




**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 15, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర గ్రామానికి చెందిన కుంబాల మహేందర్ రెడ్డి ఇంటికి తాళం వేసి ఉండగా ఆదివారం రాత్రి తాళం పగులగొట్టి ఇంట్లో నగదును, ఒక సెల్ ఫోన్‌ను, ఇంటి ఆవరణలో ఉన్న స్కూటిని దొంగలించారు. మహేందర్‌రెడ్డి దుబాయిలో నివసిస్తుండగా తన భార్య సుచిత్ర, ఆమె కుమారుడికి వీసా పంపి దుబాయ్‌కి తీసుకెళ్లారు. వేసవికాలం సెలవులు ఉండడంతో విసిటింగ్ విజాపై వెళ్లారు. తమ ఇంటికి తాళం ఉండడంతో గుర్తు తెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి తమ ఇంటి ఆవరణలో ఉన్న స్కూటి, పదివేల నగదు, ఒక్క సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లినట్లు సమాచారం జరిగిన ఘటన పట్ల బాధితుడు సెల్ ఫోన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహానంది అవార్డు గ్రహీతకు సన్మానం




**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 15, (జనంసాక్షి):** ఎల్లారె డ్డిపేట మండల కేంద్రానికి చెందిన వంగ గిరిధర్ రెడ్డి రక్తాన్ని దానం చేయడంలో ఆయన చేసిన సేవలు అమోఘమని సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య కొనియాడారు. నర్సయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు పక్షాన 48 సార్లు రక్తాన్ని దానం చేసి ఎంతోమందిని ప్రాణాపాయం నుంచి తప్పించడం జరిగిందన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ గిరిధిర రెడ్డికి గతంలో అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆదివారం హైదరబాద్‌లో తెలుగు వెలుగు అకాడమీ వారు అవార్డును ప్రధానం చేయడం పట్ల తాము హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీలో జిల్లా కార్యదర్శిగా ఎదిగి మానవ సమాజంలో మానవతావాదిగా ఇతరులకు సహాయం చేస్తూ పేరు తెచ్చుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, గంట బుచ్చగౌడ్, బీపేట రాజు, శ్రీపాల్ రెడ్డి రామ్‌రెడ్డి తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** పట్టణములోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆదివారం రాత్రి జరిగిన సమ్మేళనంలో ముందుగా చదువులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఆనంతరం ఉద్యోగరీత్యా ఎక్కడడేక్కడ ఉన్న వారందరు ఒకేచోట చేరి వారి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరు ఒకరినొకరిని పలకరిస్తూ ఎక్కడెక్కడ పని చేస్తున్నారో అడిగి తెలసుకున్నారు. ఆనంతరం ఆడిపాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టంగుటూరి రాజయ్య, మారం కొమురయ్య, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు మహేందర్, సతీష్, , రమేష్, శంకర్, ప్రీతి, స్వప్న, స్వరూప, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ అధికారులను కలిసిన భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షుడు



రామగిరి, (జనంసాక్షి) : కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫీసర్ శ్యామల్ జాన్, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్ కోల ప్రసాద్, లను సోమవారం ఉమ్మడి కరీం నగర్ జిల్లా లోని వారి కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లానన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బైరి శంకర్ కోశాధికారి ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

## ఒంటి హనుమాన్ ఆలయ శిఖర ప్రతిష్ఠాపనఅన్నదానం




బోధన్, ఏప్రిల్ 15 ( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంలోని ఒంటి హనుమాన్ ఆలయంలో ఆలయ శిఖర ప్రతిష్ఠాపన వేడుకలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. కెమెరాకు ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ ఇల్తేపు గంగారాం ఆధ్వర్యంలో మొదట ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి శిఖర ప్రతిష్ఠాపన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మధుర సాయినాథ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి, బుద్దె రాజేశ్వర్, సాలూరు సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్, భక్తులు హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు



మల్లాపూర్ ఏప్రిల్ 15 ( జనంసాక్షి ) :మండలం కొత్త దామరాజు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ గుడి ఎల్లమ్మ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరమ్ చెందు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లకు పురోహితులు బాల్య పెల్లి ప్రభాకర్ శర్మ అర్చన చేసి ఆశీర్వదించారు గౌడ సంఘ పెద్దమనుషులు వారికి సన్మానం చేసి రేణుక ఎల్లమ్మ గుడి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి గారు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గారు మాజీ సర్పంచ్ జిడ్డి జంగారెడ్డి గారు కోటగిరి ఆనంద్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు ,గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి శంకర్ రెడ్డి నేవురి శ్రీధర్ మాజీ సర్పంచ్ గజ్జి గంగారెడ్డి మాజీ సర్పంచ్ హనుమంతు గౌడ్ ఆడెపు గంగాధర్ నూతిపెల్లి సహదేవ్ నూతిపెల్లి ధర్మరాజు గౌడ సంఘ సభ్యులు గౌడ సంఘ పెద్ద మనుషులు పలుగొన్నారు

## కనపర్తి గ్రామంలో ఘనంగా ప్రారంభమైన బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు



వీణవంక, ఏప్రిల్ 15 (జనం సాక్షి) వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో సోమవారం ఘనంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా గణపతి పూజ.నవగ్రహ పూజ కలశంపూజ.హోమాది పూజా. యాగశాల ప్రవేశం.కుంకుమ పూజలు.ధ్వజ స్తంభం ప్రతిష్టాపన నిర్వహించారు కార్యక్రమాలు వేద పండితులు గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ సంకల్పం చెప్పు గ్రామ సుభిక్షం ఉండాలని.గ్రామ దేవతల ఆశీర్వాదం ఉండాలని కోరుతూ.మహాకళ వంశస్తులతో తోపాటు గ్రామ ప్రజలతో సంకల్పం చెప్పిస్తూ గ్రామానికి రక్షణగా .గ్రామ దేవతల అనుగ్రహం ఉండాలని కోరుతూ గ్రామంలో గ్రామదేవతల ప్రతిష్టాపన మహా యజ్ఞంగా చేపట్టారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ ప్రతిష్టాపన మహోత్సవంలో పండితులు సుబ్రహ్మణ్య శర్మ. సతీష్ కుమార్ శర్మ.ఆలయ పూజారులు ఈ ఉత్సవాలలో మహాకళ వంశీకులు సాంబశివరెడ్డి.డాక్టర్ సుగుణాకర్ రెడ్డి. మహిపాల్ రెడ్డి.శ్యామ్ సుందర్ రెడ్డి.వంహేందర్ రెడ్డి.రజనీకర్ రెడ్డి.రాజిరెడ్డి. దామోదర్ రెడ్డి.శ్రీనివాస్ రెడ్డి. జయపాల్ రెడ్డి.వీరసేనా రెడ్డి.డాక్టర్ ఇంద్రసేనా రెడ్డి. రాంరెడ్డి .వీరాసేనా రెడ్డి.రవీందర్ రెడ్డి. దేవేందర్ రెడ్డి.ముకుంద రెడ్డి. రాంగోపాల్ రెడ్డి.వెంకట్ రాజి రెడ్డి.కిషన్ రెడ్డి.రాజేందర్ రెడ్డి.మహాకళ వంశ బంధుమిత్రులు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ కుల పెద్దలు పర్లపల్లి రమేష్.వినయ్.సారయ్య రవి .ప్రకాష్ .రాజు యకులు గ్రామ ప్రజలు మహిళలకు ఈ సందర్భంగా కనపర్తి గ్రామ మహాకళ వంశస్థులు ఈ మహోత్సవానికి సహకరించిన గ్రామ ప్రజ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు



వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 15 (జనంసాక్షి): వేములవాడ గ్రామీణ మండలం నూక లమర్రి గ్రామానికి చెందిన పలు వురు నాయకులు కాంగ్రె స్ పార్టీలో చేరారు. వేము లవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు రోమాల ప్రవీణ్, యాదవ సంఘానికి చెందిన మెడిదల పరశురాం, శ్రీనివాస్, పొట్ల మధు, ఏసుక్రీస్తు శిష్య బృందం బసరాజు, రజక సంఘం కొత్తకొండ రమేష్, దేవయ్య, హమాలీ సంఘానికి చెందిన సుంకపాక శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన



వేములవాడ, ఏప్రిల్ 15 (జనంసాక్షి): వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ పద్మశాలి సంఘం వద్ద సోమవారం రాత్రి నిర్వహించిన వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. వీరబ్రహ్మేంద్రస్వామి నాటక కళామండలి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి జననం, ఆయన వృత్తి, కాలజ్ఞాన ఘట్టాన్ని చూపించారు. గోవింద మాంబతో బ్రహ్మంగారి వివాహం, సిద్దప్ప శిష్యరికం, కాలజ్ఞానం చెప్పడం తదితర కార్యక్రమాలను ప్రదర్శించారు. పాత్రధారులకు అనుగుణంగా కళాకారుల వేషధారణ అలరించింది.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం



ఎడపల్లి, ఏప్రిల్ 15 ( జనంసాక్షి ) : ఎడపల్లి మం డల కేంద్రంలో సోమవారం రెడ్ క్రాస్ మండల అధ్యక్షులు మల్లెపూల శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషన్ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామంలోని యువకులు స్వచ్ఛం దంగా వచ్చి రక్తదానాన్ని అందించారు. రెడ్ క్రాస్ మండల అధ్యక్షులు మల్లెపూల శ్రీనివాస్ 33 వ సారి రక్తదానం అందించడంను ప్రతి ఒక్కరు అభినందించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులకు రెడ్ క్రాస్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## కరపత్రలను గడప గడపకు పంపిణి చేసిన బిజేపి పార్టీ నాయకులు



శంకరపట్నం, ఏప్రిల్ 15(జనం సాక్షి):ఈరోజు కొత్తగట్టులో 85 86 బూత్ లలో అధ్యక్షులు కోరెం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ నీ బారి మెజార్టీతో గెలిపించాలని ప్రతి గడప గడపకు స్టిక్కర్ మరియు నరేంద్ర మోది కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను కర పత్రం ద్వారా కొత్తగట్టులో గడప గడపకు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమెంతల ఇంద్రా సేన రెడ్డీ బిజెవైమ్ మండల ఉపఅధ్యక్షులు నూనె కొండల్ రెడ్డీ బీజేపీ ఓబిసి మోర్చ మండల ఉపఅధ్యక్షులు మడ్డి సంతోష్ సీనియర్ నాయకులు మడుగుల వెంకట్ రెడ్డి నల్లా జయపాల్ రెడ్డి ఎల్కపల్లి భిక్షపతి పల్లె కత్తరామల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.